తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
15 డిసెంబర్ 2025
పేజీలు : 10



రెండో విడత పేట జిల్లా పంచాయతీ ఎన్నికల్లో

## 72.34 శాతం పోలింగ్



**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 14 (జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలో ఆదివారం రెండో విడత పంచాయితీ ఎన్నికలు జరిగాయి. రెండో విడత పంచాయితీ ఎన్నికల్లో జిల్లాలోని ధన్వాడ, మరికల్, దామరగిద్ద, నారాయణపేట నాలుగు మండలాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగాయి.నాలుగు మండలాల్లో మొత్తం లక్షా50వేల 318 మంది ఓటర్లు ఉండగా అందులో లక్షా 8వేల 743 మంది ఓటు హక్కు విని యోగించు కావడంతో 72.34 శాతం పోలింగ్ నమోదు అయింది. కాగా మండలాల వారీగా పరిశీలిస్తే దామరగిద్ద మండలంలో 39, 812 ఓట్లకు 32,331 ఓట్లు పోల్ అయి 81.21 శాతం, దనవాడ మండలంలో 30,019 ఓట్లకు 21,026 ఓట్లు పోల్ అయి 70.04 శాతం పోలింగ్ నమోదు అయింది. అలాగే మారికల్ మండలంలో 33,444 ఓట్లకు 25,924 ఓట్లు పోల్ అయి 77.52 శాతం, నారాయణపేట మండలంలో 47,043 ఓట్లకు 29,462 ఓట్లు పోల్ అయి 62.63 శాతం పోలింగ్ నమోదు అయింది. మొత్తానికి ఉదయం చలి తీవ్రత కారణంగా మందకొడిగా సాగిన పోలింగ్ చలి తీవ్రత తగ్గగానే పోలింగ్ పుంజుకుని పోలింగ్ ముగిసే వరకు 72.34 శాతం పోలింగ్ నమోదు అయింది. గ్రామాల్లో పటిష్ట బందోబస్తు మధ్య పోలింగ్ జరిగింది. వృద్దులు, వికలాంగులు ట్రైస్కిల్ పై వచ్చి ఓటు హక్కు వినియో గించుకోవడం విశేషం.



- ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు హామీలు
- న్యాల్‌కల్ మండలంలో జోరందుకున్న పంచాయతీ పోరు

# ప్రతి ఓటు కీలకమే..

**న్యాల్ కల్, డిసెంబర్ 14, (జనం సాక్షి) :**

**17న పంచాయతీ ఎన్నికలు..**

తుదివిడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 17న పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు స్థానిక ఎన్నికల నిర్వహణ అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండలంలోని 38 గ్రామ పంచాయతీలో ఈ పాటికే 3 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మరో 35 గ్రామ పంచాయతీల ఎన్నికలు ఉ: 7గం నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఓటింగ్ జరగనుంది. మధ్యాహ్నం 3 గంటల నుండి కౌంటింగ్ చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు.

**హెూరా హెూరీగా ప్రచారం..**

ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నువ్వా.. నేనా.. అన్నట్టు హెూరా హెూరీగా ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. మండలంలోని డప్పూర్, ముంగి, న్యాల్ కల్, హద్దునూర్, మల్గి, మామిడిగి, రేజింతల్, మిర్జాపూర్ (ఎన్), మెటల్ కుంట, హుస్సేన్ నగర్, శంషాల్లాపూర్, తదితర గ్రామాల్లో అధికార, విపక్ష పార్టీ మద్దతు దారుల అభ్యర్థులు జోరుగా ఇంటింటి, వాహనాలతో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. మమ్మల్ని గెలిపించండి మీ సమస్యలు తీరుస్తాం అంటూ హామీలను గుప్పిస్తున్నారు. మద్యం, మనితో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. కొందరు అభ్యర్థులు ఏకంగా ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజన సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

> పల్లెల ప్రగతికి పంచాయతీ ఎన్నికలే కీలకం. ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాల్సిందే. ప్రతి ఓటు అత్యంత కీలకమే. పంచాయతీ ఎన్నికల ప్రచారానికి కేవలం ఒక రోజు మాత్రమే అవకాశం ఉందంటూ.. మండలంలోని అధికార, విపక్ష పార్టీల మద్దతుదారుల సర్పంచులు, వార్డు సభ్యులు విజయమే లక్ష్యంగా.. ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. స్థానిక అధికార పార్టీ ముఖ్య నేతలు బి.శ్రీనివాస్ రెడ్డి, కే.భాస్కర్ రెడ్డి, విపక్ష పార్టీ ముఖ్య నేతలు ఎం.రవీందర్, మల్లేష్ గంగువార్, తదితరుల మద్దతుతో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అధికార, విపక్ష పార్టీల మద్దతుదారుల అభ్యర్థులకు దీటుగా పలువురు స్వతంత్ర అభ్యర్థుల సైతం ఇంటింటి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

**స్వతంత్ర అభ్యర్థుల సైతం ముమ్మర ప్రచారం.....**

మండలంలోని మల్గి, ఇబ్రహీంపూర్, అత్నూర్, వడ్డీ, న్యాల్ కల్, హద్దునూర్, తదితర గ్రామాల్లోని పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పూర్తి చేసిన అభ్యర్థులు ముమ్మర ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి దిగంబర్ నేరుగా.. నన్ను గెలిపించండి మీ సమస్యలు పరిష్కరిస్తానంటూ.. రూ:100 స్టాంప్ పేపర్ పై వ్రాసి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అటు అధికార.. ఇటు విపక్ష పార్టీ మద్దతుదారులకు దీటుగా.. విజయమే లక్ష్యంగా మల్గి గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి బిల్లాపూర్ విట్టమ్మ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థి ప్రచారంతో.. అభ్యర్థుల జయాపజయాలపై తీవ్ర ప్రభావం చోటు చేసుకోనుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. త్వరలోనే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు రానున్న నేపథ్యంలో మరింతగా నాయకులు, ఆశావాహులు అధిక మొత్తంలో ప్రచారంలో పాల్గొని ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

## ప్రశాంతంగా రెండో విడత ఎన్నికల పోలింగ్

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 14 (జనం సాక్షి)** గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రక్రియ జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు. మల్దకల్,రాజోలి, వద్దేపల్లి,ఐజ మండలాల్లో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మల్దకల్ మండల కేంద్రంతోపాటు పెద్దపల్లి, అమరవాయి గ్రామ పంచాయతీలలో,ఐజ మండలం బింగి దొడ్డి, వద్దేపల్లి మండలం బుడమర్సు గ్రామాల్లో, రాజోలి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన *మిగతా 6లో..*







## ఎన్నికల విధులకు హాజరు కాకపోతే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**మక్తల్, డిసెంబర్ 14 (జనంసాక్షి)** ఈనెల 17న జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల మూడో విడత పోలింగ్ సందర్భంగా ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు తప్పక హాజరు కావాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈనెల 17న జిల్లాలోని మక్తల్, మాగనూరు, కృష్ణ, నర్వ, ఊట్కూర్ మండలాలలో జరిగే ఎన్నికల విధులకు విధిగా హాజరు కావాలన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్షంగా వ్యవహరించి హాజరు కాకపోతే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కఠినమైన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు.



చిన్న శంకరం పేట మండలంలో

## సర్పంచులుగా గెలిచిన అభ్యర్థులు

**చిన్న శంకరంపేట డిసెంబర్ 14 (జనం సాక్షి):** మండలంలోని సర్పంచులుగా గెలిచిన అభ్యర్థులు వీరే అభ్యర్థి పేరు గ్రామం పార్టీ సబిత అంబాజీపేట కాంగ్రెస్, సావిత్రి బాగిర్తి పల్లి కాంగ్రెస్, ప్రవీణ్ కుమార్ చందంపేట బారాస, కృష్ణ గౌడ్ చందాపూర్ బారాస, భూమయ్య చేన్నాయపల్లి స్వతంత్ర, మానస దరిపల్లి బారాస, ధనావత్ మంజుల ఎర్రకుంట తండా, నాగభూషణం గజగట్లపల్లి బారాస, సిద్ధిరాములు గవ్వలపల్లి బారాస, భాను అనసూయ గవ్వల పల్లి తండా, గోపాల్ రెడ్డి జంగరాయి కాంగ్రెస్, సుజాత కామారం కాంగ్రెస్, హలవత్ మోహన్ నాయక్ కామారం తండా కాంగ్రెస్, బాలస్వామి ఖాజాపూర్ బారాస, ధరావత్ ప్రియాంక నాయక్ ఖాజాపూర్ తాండ స్వతంత్ర, పుల్ల కాంతారావు కొరివి పల్లి కాంగ్రెస్, భారతి మడూర్, భాజపా, నరేష్ మల్లుపల్లి బారాస, సునీత మిర్జాపల్లి కాంగ్రెస్, మూడవత్ కిషన్ మిర్జాపల్లి తండా కాంగ్రెస్, రాట్ల లావణ్య ప్యాట గడ్డ కాంగ్రెస్, రేణుక రామయపల్లి బారాస, సంతోష రుద్రారం కాంగ్రెస్, గంగాధర్ సంగయ్యపల్లి స్వతంత్ర ఏకగ్రీవం, క్యాతమ్మ శాలిపేట కాంగ్రెస్, వినోద ఎస్ కొండాపూర్ కాంగ్రెస్, చంద్రశేఖర్ చిన్న శంకరంపేట స్వతంత్ర, నాగరాజు సూరారం బారాస, రాణి టీ మాందాపూర్ కాంగ్రెస్, మూడవ త్ అశోక్ టీ మాందాపూర్ తండా కాంగ్రెస్ ఏకగ్రీవం, మల్లేశం వెంకట్రావుపల్లి స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచి ఎన్నుకోబడినారు.





## ఘనంగా అయ్యప్ప పడిపూజ

### - భక్తి పారవశ్యంలో అయ్యప్ప భక్తులు

**జహీరాబాద్, డిసెంబర్ 14 (జనం సాక్షి)**



పట్టణంలోని పాస్తాపూర్ గ్రామశివారులో వున్న అయ్యప్ప స్వామి మందిరంలో ఘనంగా అయ్యప్ప పడిపూజను నిర్వహించారు. శనివారం నాడు అయ్యప్ప మందిరంలో రాత్రి పట్టణానికి చెందిన మజ్జిగ సిద్దేశ్వర్ గురుస్వామి, విశ్వేశ్వర్ స్వామి, ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు, గాయత్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మజ్జిగ మహేశ్వర్, కిరణ్‌లు పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమం గురుస్వాములు శేషయ్య స్వామి,స్టార్ శేఖర్ స్వామి,దత్తసాయి రెడ్డి స్వామిల ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో అయ్యప్ప పూజాకార్యక్రమాన్ని చేయిం చారు. అయ్యప్ప స్వాములు ,భక్తులు అయ్యప్ప భజన పాటలతో భక్తి పార వశ్యంతో ఉర్రుతలూగిపోయారు.అయ్యప్పస్వామికి ఇష్టమైన గంధం,తేనే, భాస్వం, నెయ్యి ,కర్పూరం,పెరుగు,పంచదార లతో అభిషేకం నిర్వహించి, పెద్దెంది మెట్ల జ్యోతి పూజా కార్యక్రమంతో పూజాకార్యక్రమం భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో గురుస్వాములు ధనసిరి శ్రీనివాస్ రెడ్డి,మల్లు యాదవ్, మధుసూదన్ రెడ్డి,ధనసిరి రవిందర్ రెడ్డి,ప్రభు స్వామి,భక్తులు పాల్గొన్నారు.

## పేద, వృద్ధుల,విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తా

### - దయ్యపు రేణుక రాధాకృష్ణ

**వీపనగండ్ల, డిసెంబర్ 15 (జనం సాక్షి )**



వీపనగండ్ల గ్రామపంచాయతీకి ఈ నెల 17వ తేదీన జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో ప్రజాసంఘాల, ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా దయ్యపు రేణుక రాధాకృష్ణ పోటీలో ఉన్నారు.ప్రచారం నిమిత్తం వాడవాడలో తిరుగుతూ అందరినీ పలకరిస్తూ ఎన్నికల సంఘం తన కేటాయించిన ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారంలో ముందంజలో ఉన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. రోడ్లు,డ్రైనేజీలు ఏర్పాటు చేస్తానని, విద్య వైద్య ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. హరిజనవాడలో కళ్యాణ మండపం ఏర్పాటు కోసం నా వంతు ప్రయత్నం చేస్తానని,బీసీ,ఓసి లకు స్మశానవాటికలు నిర్మిస్తానని, హమాలి మేస్త్రీలకు డ్రైవర్లకు కార్మిక సంఘాలకు భవనాలకు స్థలాలను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. పేదలు, విద్యార్థులు, వృద్ధుల సంక్షేమానికి ప్రతి నెల 10 వేల రూపాయలు స్వంతంగా ఖర్చు చేస్తానని అన్నారు. వీపనగండ్ల గ్రామం నుండి కేతపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు.మండల కేంద్రంలో సరైన సౌకర్యాలు లేని కారణంగా కొత్తకోటకు తరలించిన గురుకుల పాఠశాలను తిరిగి మన గ్రామానికి తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. అద్దె భవనాలలో విధులు నిర్వహిస్తున్న కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు.నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల గెలుపుని అన్నారు. అంగన్వాడి ఆశా కార్యకర్తల సమస్యల పైన జిల్లా కేంద్రంలో ఎన్నో పోరాటాలు చేశానని అదే స్ఫూర్తితో గ్రామ సమస్యల పైన ప్రజాప్రతినిధులతో అధికారులతో పోరాటం చేసి మన గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రచార కార్యక్రమంలో వార్డు మెంబర్ గా పోటీ చేస్తున్న ఆశన్న, మాజీ రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య,చిట్టెమ్మ, రామకృష్ణ,నవీన్, సిహెచ్ వెంకటయ్య,రఘు పాల్గొన్నారు.

## మానసిక శారీరక ఎదుగుదలకు క్రీడలు

### పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ చిన్న మయిల్ అంజిరెడ్డి

**అమీన్పూర్, డిసెంబర్ 14 (జనం సాక్షి)**

విద్యార్థులకు మానసిక శారీరక ఎదుగుదలలో క్రీడలు ఎంత దోహదం చేస్తాయని పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం భారతీ నగర్‌లో విద్యా భారతి పాఠశాలల కేల్యూర్ పోటీల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానాలు భాగంగా ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయంతో భారతదేశం నుంచి ఎంతోమంది క్రీడాకారులు వెలుగులోకి వస్తున్నారన్నారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణిస్తే వారి మానసిక శారీరక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. విద్యార్థుల్లో రోగునీరు శక్తి పెరిగి చదువుల్లో రాణించేందుకు క్రీడలు ఉపయోగ పడతాయన్నారు. రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణించాలంటే తల్లిదండ్రులు వారిని క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. తమ పిల్లలు విద్యా భారతి పాఠశాలలో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ వైస్ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, వికాస్ రెడ్డి, శ్రీనివాసరావు, పాఠశాల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు



అవధానులు, ప్రధాన కార్యదర్శి గాల్ రెడ్డి, సరస్వతి విద్యాపీఠం ప్రాంతీయ క్రీడల కార్యదర్శి భీమ్సేన్, విద్యా భారతి పాఠశాల కమిటీ సభ్యులు సబ్ కమిటీ సభ్యులు ఉన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి మార్పు చేసి చూపిస్తాం..

### - సర్పంచ్ అభ్యర్థి యం రమేష్

**మానవపాడు, డిసెంబర్ 14 (జనం సాక్షి)**



మానవపాడు మండల పరిధిలోని.. పల్లెపాడు గ్రామ సర్పంచ్ స్థానం ఎస్సీ జనరల్‌కు ఖరారు అయింది. ఈ క్రమంలో సర్పంచి బరిలో నిలిచేందుకు రమేష్ ఇటీవల నామ పత్రం దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా రమేష్ మాట్లాడుతూ.. తాను ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్స్, ఎంఏ ఇంగ్లీష్, మరియు బీఈడీ, విద్యను అభ్యసించి, మహబూబ్నగర్, జడ్చర్ల, గద్వాల్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పని చేయడం జరిగిందని, ఈ సందర్భంగా గ్రామానికి అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు రమేష్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు నిరంతరం సేవ చేస్తానని..ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని, గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందుకు ప్రతి ఒక్కరు సహకరించి కత్తెర గుర్తుపై ఓటు వేసి వేయించి మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై ఓటును వేసి వేయించాలని కోరారు.ఈ క్రమంలో సర్పంచి బరిలో నిలిచేందుకు రమేష్ ఇటీవల నామ పత్రం దాఖలు చేశారు. తను మూడు పీజీలు చేసినట్లు తెలిపారు.ఎంఏ రాజనీతి శాస్త్రం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఆంగ్లం ఇలా మూడు ఫీజులు పూర్తి చేసిన రమేష్ గద్వాల ఎంఏఎల్ డి డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలన శాస్త్రం అతిథి అధ్యాపకుడిగా వీధులు నిర్వహించేవాడు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉద్యోగం వదిలి పెట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం తను ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## ఓటు చోరికి వ్యతిరేకంగా ఢిల్లీలో ఏఐసీసీ ర్యాలీ






### - మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నట్లు వెల్లడి

**హుస్నాబాద్ డిసెంబర్ 14 జనం సాక్షి:**

రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఢిల్లీకి వెళ్లారు. దేశ వ్యాప్తంగా ఓటు చోరికి వ్యతిరేకంగా ఏఐసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించనున్న ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా స్వామ్యం పరిరక్షించబడాలంటే మరియు రాజ్యాంగ విలువలు కొనసాగాలంటే ఎన్నిక లు ప్రశాంతంగా, న్యాయబద్ధంగా జరగాలని అన్నారు. అయితే ఎన్నికల కమిషన్‌ను తమ తాబేదారిగా మార్చుకుని భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా తమకు వ్యతిరేకంగా ఓటు వేసే వారి ఓట్లను తొలగిస్తూ ఓటు చోరికి పాల్పడుతున్న పరిస్థితిని రాహుల్ గాంధీ గారు దేశ ప్రజల ముందుకు స్పష్టంగా తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. దేశ వ్యాప్తం గా ఓటు చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టి, వాటితో ఢిల్లీలో ర్యాలీ నిర్వహిస్తున్నామని, ఆ ర్యాలీకి అందరం వెళు _న్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రయత్నం చేయాలని, ప్రజాస్వామ్యవాదులం తా ఇటువంటి అప్రజాస్వామిక చర్యలను ఖండించాలని ఆయన కోరారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం నుంచి ఓటు చోరిపై లక్షలాది సంతకాలు సేకరించి, ఢిల్లీలోని ఏఐసీసీ ద్వారా రాష్ట్రపతి గారికి అందజే స్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వా మ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా కంకణం కట్టుకొని నిలుస్తుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

## గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తా

### మాద్వర్ సర్పంచ్ అభ్యర్థి సక్రమెల్ల నరసింహా



**మఖ్తల్, డిసెంబర్ 14 (జనంసాక్షి)**

ఓటేసి ఆశీర్వదిస్తే సేవకుడిగా పనిచేసి ప్రజల రుణం తీర్చుకుంటానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మాద్వర్ అభ్యర్థి సక్రమెల్ల నరసింహా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మక్తల్ మండల పరిధిలోని మాద్వర్ గ్రామంలో వార్డు అభ్యర్థులతో కలిసి ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి మంజూరు చేయడంతో పాటు గ్రామ సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తనను గెలిపిస్తే ప్రభుత్వం అధికారంలో ఉండడంతో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. గత ప్రభుత్వం గ్రామాల్లో నిరుపేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేదని అన్నారు.

ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామని అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు, బొంబాయి శంకరప్ప, కృష్ణ, వడ్ల సత్యప్ప, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణతోపాటు... వృద్ధ ఓటర్లకు పోలీసుల సహాయం



**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 14(జనం సాక్షి)** :గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికల్లో మానవతా సేవలో పోలీసులు వృద్ధులు, వికలాంగులకు చేయూతని స్తూ ఇటు బందోబస్తు నిర్వహించిన పోలీసులు. నారాయణపేట, దామరగిద్ద ధన్వాడ మరికల్ మండలాల పరిధిలో జరుగుతున్న గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబ స్తుతో పాటు ప్రజలకు సహాయం చేస్తూ పోలీసులు తమ సేవలను మరింత విస్తరించారు.ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధ, వికలాంగ ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడ కుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపుతు న్నారు.కర్రలు పట్టుకుని నెమ్మదిగా వచ్చేవారికి చేయి పట్టుకొని సహాయం చేయ దం, వీల్‌చైర్‌పై వచ్చిన వికలాంగులను బూత్ వరకు తీసుకెళ్లడం, నీళ్లు అందిం చడం, క్యూలో నిలబడలేని వారికి ముందుగా సహాయం చేసేలా మార్గనిర్దేశం చేయడం వంటి సేవాభావంతో విధులు నిర్వహించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు సిబ్బంది చురుకుగా వ్యవహరిస్తూ, శాంతియుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు కట్టు బడి ఉన్నారు.ఎన్నికల విధు ల్లో పాటించాల్సిన కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పూర్తి స్థాయిలో పాటిస్తూ, ప్రజలు ఎటువంటి భయం లేదా ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును విని యోగించుకునేలా అన్ని చర్య లు చేపట్టారు.వృద్ధులు, విక లాంగులకు పోలీసుల ఈ సేవలు స్థానిక ప్రజల ప్రశంస లు అందుకున్నాయి. ఎన్నికల రోజున బందోబస్తుతో పాటు మానవతా సేవలందించడం ద్వారా పోలీసులు ప్రజలకు చేరువై సేవాస్ఫూర్తిని మరో కసారి చాటిచెప్పారు.

# బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 14(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా పరిధిలో జరుగుతున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నారాయణపేట, దామరగిద్ద, ధన్వాడ, మరికల్ మండలాలలో ఎన్నికల పోలింగ్ సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్త్ ఏర్పా ట్లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించారు. ఈ సందర్భం గా ఎస్పీ సమస్యాత్మక పోలిం గ్ కేంద్రాలైన జాజాపూర్, అప్పక్పల్లి, కోటకొండ, కొండాపూర్, కిష్టాపూర్, గోటూర్, మరికల్, ధన్వాడ తదితర పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించి పోలిం గ్ సరళి, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణం సర్పంచ్ ఎన్నిక లు కొనసాగేలా చూడాలని తెలిపారు. అలాగే పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీసూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లు లేకుండా చూడాలని, క్యూ లైన్ లో ఉండేలా చూడాలని ఆయన తెలిపారు.ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ విభాగం హై అలర్ట్‌లో కొనసా గాలని, శాంతి–భద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతగా ఉండాల ని తెలిపారు నాల్గు మండల లో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అనంత రం పోలింగ్ కౌంటింగ్ సమ యం లో అత్యంత అప్రమ త్తంగా ఉండి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పోలింగ్ కౌంటింగ్ సమయం లో ప్రజలు పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.

# ఇంధన పొదుపుతోనే దేశాభివృద్ధి



**– వలస సుభాష్ చంద్రబోస్**

**హుస్నాబాద్ డిసెంబర్ 14 జనం సాక్షి:** ఇంధన పొదుపు ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో టీవీఎస్ రెడికో సహకారంతో, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో "ఇంధన పొదుపుతో దేశాభివృద్ధి" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వలస సుభాష్ చంద్రబోస్ విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇంధనాన్ని పొదుపుగా వినియోగిస్తేనే భావితరాలకు మిగులుతుందని అన్నారు. ఇంధన పొదుపుతో పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చని, చిన్న వయసు నుంచే విద్యార్థులు పొదుపు అలవాట్లు పెంచుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే డబ్బుల వృథా చేయకుండా, పొదుపు కోసం "అమ్మ బ్యాంక్", "డాడీ బ్యాంక్"లను తమ పేర్లతో ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. టీవీఎస్ రెడికో సహకారంతో పాటు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా విద్యార్థులు, మహిళా సంఘాలు, ప్రజలకు ఇంధన పొదుపు ప్రాము ఖ్యతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంధన పొదుపు దేశ ప్రగతికి మలుపుగా మారుతుందని, దీనిని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు. గృహాల్లో ఎల్‌ఈడి బ ల్బుల వినియోగాన్ని పెంచాలని, సౌరశక్తి వంటి తరగని ఇంధన వనరులను ఎక్కువగా ఉపయోగంలోకి తీసుకురా వాలని సూచించారు. తరిగిపోతున్న ఇంధన వనరులను పొదుపుగా వినియోగించకపోతే భావితరాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని విద్యార్థులకు వివరించారు. ఇంధనాన్ని ఎలా ఆదా చేయాలో స్పష్టంగా అవగాహన కల్పించి, ఇంధన పొదుపుకు కట్టుబడతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఒక్క యూనిట్ విద్యుత్ పొదుపు చేస్తే రెండు యూనిట్లు ఉత్పత్తి చేసినట్లేనని పేర్కొంటూ, పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇంధన వనరుల దుర్వినియోగాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. పెట్రోల్, డీజిల్, సహజ వాయువు, బొగ్గు వంటి పునరుత్పత్తి కాని ఇంధనాలను పొదుపుగా వినియోగిస్తే మరికొంత కాలం ఉపయోగిం చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

సమాజంలోని ప్రతి వ్యక్తి సహజ వనరులను కాపాడుతూ, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు రూపొందిం చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంధన పొదుపు ద్వారా దేశ పురోగతికి బాటలు వేయవచ్చని, అందుకోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ విద్యాలయ ఇంచార్జ్ సంధ్యారాణి, సరిత, పీఈటీ కళావతి, పాల్గొన్నారు.



# వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 14(జనం సాక్షి):** రెండవ సాధారణ గ్రామ పంచాయతీ రెండో విడత జరుగుతున్న ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్‌లో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ విడతలో జిల్లాలోని ధన్వాడ, దామరగిద్ద, నారాయణపేట, ధన్వాడ, మరికల్ మండలాల పరిధిలోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగనున్న పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించా లని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో గుర్తించిన సమస్యా త్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిం చాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సింగారం ఓటు వేసిన కలెక్టర్ పట్నాయక్




**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 14(జనం సాక్షి):** నారాయణపేట మండలం సింగారం ఓటర్ గా ఆదివారం సింగారం పంచాయితీ లోని 10వ వార్డులో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నా నివాస భవనం సింగారం పంచాయితీ పరిధిలో ఉన్నందున ఒక ఓటర్ గా ఓటు హక్కు ను వినియోగించుకున్నానని తెలిపారు.ప్రతి ఓటరు విధిగా ఓటు హక్కు వినియోగిం చుకావాలని అన్నారు.

# సింగారం సర్పంచ్‌గా నాగిరెడ్డి ఘన విజయం

**నారాయణపేట డిసెంబర్ 14(జనం సాక్షి):** నారాయణపేట మండలం సింగారం పంచాయతీకి ఆదివారం జరిగిన ఎన్నికల్లో బిజెపి బలపరిచిన కొత్త కాపు నాగిరెడ్డి ఘన విజయం సాధించారు. ప్రత్యర్థి సుధాకర్ రెడ్డి పై 159 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన అందరికీ మద్దతు ఇచ్చి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రజల విశ్వాసం మమ్ము చేయనని అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా అభిమానులు నాగిరెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.





## ఎక్కాస్ పూర్ సర్పంచ్‌కు ఘన సన్మానం

**నారాయణపేట డిసెంబర్ 14(జనం సాక్షి):**
నారాయణపేట మండలం ఏక్లాస్ పూర్ పంచాయితీ కి ఆదివారం జరిగిన ఎన్నికలో బిజెపి బలపరిచిన చంద్రశేఖర్ గౌడ్ ను బిజెపి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయనను బిజెపి నాయకులు,అభిమానులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన అందరికీ మద్దతు ఇచ్చి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రజల విశ్వాసం మమ్ము చేయనని అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,మాజీ కౌన్సిలర్ గోపాల్ యాద వ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం

**- ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 14(జనం సాక్షి):**



ఎన్నికల ప్రక్రియ మొత్తం మూడు దశలు పూర్తిగా ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తి స్థాయిలో అమల్లోనే ఉంటుందని నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.రెండోవ విడత నారాయణపేట, దామరగిద్ద, ధన్వాడ, మరికల్, నాలుగు మండలాల్లో జరిగిన గ్రామపం చాయతీ ఎన్నికల్లో ఫలితాలు వచ్చినా, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సమావేశాలు, బైక్ ర్యాలీలు, టపాకాయలు కాల్చుడు వంటి కార్యక్రమాలు నిర్వహిం చడం పూర్తిగా నిషేధమని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి–భద్రతల పరిరక్షణ కోసం ఎంసిసి కోడ్ పూర్తయ్యే వరకు ఈ ఆంక్షలను ఖచ్చితంగా పాటించాలని ఎస్పీ తెలిపారు.

## కత్తెర గుర్తుకు ఓటెయ్యండి - కమ్లి మోహన్ సింగ్‌ను గెలిపించండి

### - తండా అభివృద్ధికి సహకరించండి

**- మాజీ ఎంపిటిసి లలిత రామచంద్రనాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్**

**మెదక్, డిసెంబర్ 14 (జనం సాక్షి):** కత్తెర గుర్తుకు ఓటు వేసి... సీతారాం తండా సర్పంచిగా స్వతంత్ర అభ్యర్థి కమ్లి మోహన్ సింగ్ ను అత్యధిక మెజార్టీచే గెలిపించాలని వరిగుంతం మాజీ ఎంపిటిసి లలిత రామచంద్రనాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్ తాండ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం సీతారాం తండా స్వతంత్ర అభ్యర్థి కమ్లీ మోహన్ సింగ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాం తండా కొత్త గ్రామపంచాయతీగా ఏర్పాటయ్యాక మొదటిసారి సర్పంచ్ గా సీతారాం తండాకు ప్రాధాన్యత ఇచ్చామని, ఈసారి తుక్యతాండకు చెందిన అభ్యర్థి కమ్లి మోహన్ సింగ్ ను గెలిపించేందుకు కత్తెర గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. గత ప్రభుత్వంలో అత్యధికంగా నిధులు తీసుకొచ్చి సీసీ రోడ్లు, డంప్యాడ్, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం నిర్మించుకున్నామని... ఈసారి కూడా అత్యధికంగా నిధులు తీసుకొచ్చి సీతారాం తండాను అభివృద్ధి చేసుకుందామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వరిగంతం సొసైటీ మాజీ చైర్మన్, డిసిసిబి మాజీ డైరెక్టర్ హరిచంద్ర నాయక్, సీన్ నాయక్, పూల్ సింగ్, రవి తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికలలో 8 కాంగ్రెస్, 6 బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపు

**తూప్రాన్ డిసెంబర్14 (జనం సాక్షి ):**
రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో తూప్రాన్ తూప్రా మనోహరాబాద్ మండలాలలో ఓటర్లు ఉదయం నుండే ఓటు వేయడానికి పోలింగ్ బూత్ల వద్ద బారులు తీరారు మధ్యాహ్నం తర్వాత రెండు గంటలకు ప్రారంభమయ్యాయి మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ 8 గ్రామ పంచాయతీ గెలుపొందగా బి ఆర్ ఎస్6 గ్రామపంచాయతీలు కైవసం చేసుకుంది గెలిచిన అభ్యర్థులు వివరాలు ఇలా ఉన్నాయి.



1.. దాతర్ పల్లి జయరాములు (కాంగ్రెస్ )
2.. వెంకటరత్నంపూర్ భాగ్యలక్ష్మి ...(.టిఆర్ఎస్ )3.. నర్సంపల్లి ధరావత్ భాస్కర్ (బి ఆర్ ఎస్ )
4.. మల్కాపూర్ పంజాల ఆంజనేయులు గౌడ్( బి ఆర్ఎస్ )
5.. కోనాయి పల్లి కంకణాల నాగమణి పాండు( బి ఆర్ఎస్ )
6.. వట్టూరు... ఆకుల శ్రీనివాస్( బి ఆర్ఎస్ )
7.. ఇమాంపూర్ బక్క స్వరూప నవీన్ గౌడ్..( కాంగ్రెస్ )
8.. నాగులపల్లి.అక్కం గారి శ్రీలత శ్రీనివాస్ రెడ్డి.( కాంగ్రెస్ )
9.. కిష్టాపూర్ చుక్క హిమబిందు శ్రీశైలం ..(..కాంగ్రెస్)
10.. గుండ్రెడ్డిపల్లి దోమల పల్లి యాదమ్మ కృష్ణ(.కాంగ్రెస్)
11. ఇస్లాంపూర్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి (.కాంగ్రెస్)
12. ఘనపూర్ సబ్బని వెంకటేష్ ..(కాంగ్రెస్ )
13. యావపూర్ ... యంజాల స్వామి .(.కాంగ్రెస్)
14.. వెంకటాయపల్లి బండమీది హరీష్ గౌడ్.( బి ఆర్ఎస్) అభ్యర్థులు సమీప ప్రత్యర్థులపై గెలిచారు అభ్యర్థులు గెలవడంతో గ్రామాలలో సంబరాలు జరుపుకున్నారు.







## ఎమ్మెల్యేను కలిసిన నూతన గ్రామపంచాయతీల పాలకవర్గ సభ్యులు

**కొండాపూర్ డిసెంబర్ 14 (జనం సాక్షి) :** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో నూతనంగా విజయం సాధించిన గ్రామ సర్పంచులు హరిదాస్ పూర్ నేనావత్ రామచందర్, ఉపసర్పంచ్ గౌడిచేర్ల సుందర్ రాజ్, తమలబాయ్ తాండ సర్పంచ్ వర్త్య అర్జున్, ఉప సర్పంచ్ వర్త్య మోతిలాల్, మారేపల్లి సర్పంచ్ పట్నం సంగీత అనిల్, ఉప సర్పంచ్ పట్నం శ్రీకాంత్ వారితో పాటు వార్డ్ మెంబర్స్ మొదటి వీడ్తా గ్రామ పంచాయితీ ఎన్నికల్లో విజయం సాధించి ఆదివారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసినారూ. వారిని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఘనంగా సన్మానించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో లేక పోయిన ప్రజలు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజి చైర్మెన్ రాధాబాయిమల్లాగౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు విట్టల్, మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, షఫీ బిఆర్ఎస్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.



## బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి సలోమి మన్యం ఎన్నిక

**అమరచింత జనం సాక్షి డిసెంబర్ 14**
మండల పరిధిలోని సింగంపేట సర్పంచ్ అభ్యర్థిగా సలోమి మన్యం సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈ కృష్ణవేణి పై 111 ఓట్ల మెజార్టీతో గణ విజయం సాధించారు టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సలోమిని శాలువాతో సన్మానం చేశారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరేష్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్సే రాజు టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రమేషు గ్రామ నాయకులు రఘు చిన్న ఆంజనేయులు నారాయణ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజ్వారం గ్రామ సర్పంచ్‌గా వై.శైలజారెడ్డి

**మల్దకల్ డిసెంబర్ 14 (జనంసాక్షి)**
మండల పరిధిలోని బిజ్వారం గ్రామసర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన వై.శైలజారెడ్డిను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్న్ అధికారి ఏకగ్రీవ సర్పంచ్ గా వై.శైలజా రెడ్డికి ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఆదివారం గ్రామ ఉపసర్పంచ్‌గా చాప కండ్ల కర్రెన్నను వార్డు మెంబర్లు కలిసి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామ సర్పంచ్ వై.శైలజారెడ్డి మాట్లాడుతూ బిజ్వారం గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ పెద్దలకు,గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి సహకారంతో బిజ్వారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై.సత్యా రెడ్డి, వై.కిష్టారెడ్డి,వై.శ్రీనివాస్ రెడ్డి, ఆర్.తిమ్మారెడ్డి,డి.సత్యా రెడ్డి,మెకానిక్ గోవింద్,సుభాన్,కొంకల గోకరన్న,నర్సన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో గెలుపోటములు సహజం : నీలం మధు







**పటాన్చెరు డిసెంబర్ 14(జనం సాక్షి)**

ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి ఎదురైన కుంగిపోకుండా ప్రజల పక్షాన పని చేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సూచించారు. శనివారం గుమ్మడిదల మండలం మంబాపూర్ పంచాయతీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైన సర్పంచ్ అభ్యర్థి నర్సింలు తో పాటు విజయం సాధించిన ఉపసర్పంచ్, ఏడు మంది వార్డు మెంబర్లతో నర్సింలు నివాసంలో భేటీ అయ్యారు. మంబాపూర్ పంచాయతీలో మొత్తం ఎనిమిది వార్డులను కైవసం చేసుకున్నామని కానీ సర్పంచ్ అభ్యర్థి స్వల్ప తేడాతో పరాజయం చెందారని వివరించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఎన్నికల్లో చివరి వరకు పోరాడి ప్రజల మన్ననలు పొందారని, మీ పోరాటం మెచ్చుకోదగ్గదని అభినందించారు. ఓటమితో కుంగిపోకుండా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు అందచేస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి నర్సింలు, ఉపసర్పంచ్ తో పాటు 7 మంది వార్డు సభ్యులకు సన్మానం చేసి అభినందించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కమ్మరి ప్రవీణఅశోక్ చారి, వార్డు సభ్యులు సంపంగి రవి, కొత్తపేట కృష్ణ, ఇతారి భాస్కర్, కొండని విజయ్, మల్లేపల్లి యాదమ్మ,రచమల్ల రాజు గౌడ్, కొండని లీలావతి, మాజీ సర్పంచ్ నర్సింలు, తలారి మేఘ రాజు,తిరుపతి, కంజర్ల మల్లేష్, నర్సింలు, హనుమత్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణపై అదనపు కలెక్టర్ పరిశీలన

న్యాల్ కల్, డిసెంబర్ 14, (జనం సాక్షి) : ఈ నెల 17, మూడవ విడతలో భాగంగా జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పరిశీలించారు. శనివారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై నేరుగా ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఎన్నికల నిర్వహణ అధికారులకు ఎలాంటి ఇబ్బందులు జరక్కుండా అవసరమైన ఏర్పాట్లను సమకూర్చాలని మండల ఎన్నికల నిర్వహణ అధికారులకు ఆదేశించారు. ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక దృష్టి సాధించాలని, అధికార, విపక్ష పార్టీ, స్వతంత్ర అభ్యర్థులు, తదితరులు ఎన్నికల నిర్వహణకు ఏమాత్రం విఘాతం కలిగించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణాధికారులకు అభ్యర్థులు, మద్దతుదారుల మద్దతుదారులు, ఓటర్లు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని, ఏమాత్రం విఘాతం కలిగించిన ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపిఓ సౌజన్య, తదితరులు ఉన్నారు.

# చట్టాన్ని ఉల్లంఘించిన చర్యలు

<u>హద్దునూర్ ఎస్సై సుజిత్ హెచ్చరిక</u>

**న్యాల్ కల్, డిసెంబర్ 14, (జనం సాక్షి) :** ఈ నెల 17న, తుదివిడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికార, విపక్ష పార్టీ శ్రేణులు, అభ్యర్థులు సంపూర్ణంగా సహకరించాలని, మండలంలోని పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉందని, 4గురికి మించి గుమికూడి ఉండకూడదని, 100 మీటర్లకు దూరంగా ఉండాలని హద్దునూర్ ఎస్సై సుజిత్ సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ఆదివారం ఎస్సై పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఓటర్లు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఇష్టమైన అభ్యర్థులకు ఓటు వేయాలని, ఓటర్లకు, ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఈనెల15, సాయంత్రం 5 గంటల లోపు ప్రచారాన్ని ముగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అభ్యర్థులు, ఓటర్లు చరవాణిలు, పార్టీ



గుర్తులు, కండువాలు, ఇతరత్రా ప్రచార సాధనాలు తీసుకువెళ్లకూడదని సూచించారు. ఫలితాల అనంతరం పోలీసుల అనుమతులు లేకుండా సంబరాలు, బాణాసంచాలను పేల్చడం, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం చట్ట విరుద్ధమన్నారు. ఏమాత్రం ఉల్లంఘించిన అట్టి వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## ఒక్కసారి ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధి చేసి చూపెడతా

<u>సర్పంచ్ అభ్యర్థి బ్యాగరీ ప్రసాద్</u>

**వెల్దుర్తి డిసెంబర్ 14 జనం సాక్షి**

వెల్దుర్తి మండలం యశ్వంత్రావుపేట గ్రామ స్వతంత్ర అభ్యర్థిగా బ్యాగరి దుర్గాప్రసాద్ బరిలో నిలిచారు. ఈయ నకు బ్యాడ్ గుర్తు రావడం జరిగింది గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి



గతంలో అంబేద్కర్ విగ్రహం, గాంధీ విగ్రహాన్ని తన సొంత నిధులతో నెలకొల్పారు ఇవే కాకుండా గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు తన సొంత నిధులతో చేయడం జరిగిందని బ్యాగరి దుర్గా ప్రసాద్ గ్రామంలోని కాకుండా మండలంలో కూడా ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేశారని ఈసారి సర్పంచ్ బరిలో ఉండడం మూలాన ఆయనకు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

**సంగారెడ్డి, డిసెంబర్ 14(జనం సాక్షి)**

రెండవ విడత ఎన్నికలలో భాగంగా చౌటకూర్, ఆందోల్, వట్పల్లి మండలలా పరిదిలోని వివిధ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు, భద్రతాపరమైన చర్యలను సమీక్షించారు. అధికారులతో మాట్లాడుతూ.. ఎన్నికలు పూర్తి స్వేచ్ఛాయుతంగా వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, సిబ్బంది అధికారులు అప్రతంగా ఉండి, ఏ చిన్న అవాంఛనీయ సంఘటన చోటు చేసుకున్నా వెంటనే కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని సూచించడం జరిగింది.





# సర్పంచ్ బరిలో.. అభ్యర్థులు వీరే..

**మూడు జీపీలు ఏకగ్రీవం**

**శివ్వంపేట డిసెంబర్ 14 జనంసాక్షి:** మండలంలో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా మరో 34 జీపిలకు సర్పంచ్ అభ్యర్థుల పోటీ చేస్తున్నారు. వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 1.అల్లీపూర్ చింతకాయల కుమార్, పిట్ల శ్రీనివాస్, మన్నే శ్రీనివాస్, 2.భీమ్లాతండా కేతావత్ లక్ష్మి, కేతావత్ సరిత, 3. బిజిలిపూర్ కుక్కల పెంటమ్మ, నజియాబేగం, 4. భిక్యాతండా మూడవత్ శ్రీనివాస్, ధనావత్ రవీందర్, దేవసోత్ భారతి, నేనవత్ విజయ్ నాయక్, దనావత్ శ్రీను, 5. భోజ్యతండా అమృత వాక్డోత్, బానోత్ కవిత, లావుడియా సుగుణ, 6. చండి ఎంచర్ల ఆంజనేయులు యాదవ్, గైనిభైటి ప్రవీణ్, తలారి నగేష్, 7. చెన్నాపూర్ ఆకుల కొమురయ్య, ఆకుల మల్లేశం, ఆకు హరీష్, 8. చిన్నగొట్టిముక్ల బల్కంపేట వీరస్వామి, సయ్యద్ ఎత్తేశం, సింగయపల్లి నారాయణరావు, 9. దంతాన్ పల్లి గజేంద్రుల మమత, దుర్గం భవాని, 10. దొంతి కోదాసు లక్ష్మి, జగిని సువర్ణ, నీరుడి మౌనిక, నీరుడి సుశీల, మాలజంగం వీరమణి, 11. ఎదుల్లాపూర్ కల్లూరి శ్రీకాంత్, కల్లూరి హనుమంతరావు, భూరెడ్డి దేవేందర్ రెడ్డి, భూరెడ్డి నరేందర్ రెడ్డి, 12. గంగాయిపల్లి రావెల్లి సాయిలు, హరిజన్ రాజలింగం, 13. గోమారం కుంట జయమ్మ, కుమ్మరి హైమావతి, పెద్ద పట్లోరి స్వప్న, 14. గూడూరు నీరుడి శ్రీనివాస్, బేగరీ నర్సయ్య, బేగరి సత్తయ్య, 15. గుండ్లపల్లి ఎల కంటి కవిత, చిట్టబోయిన సుజాత, పెంజర్ల మమత, బోళ్ల శోభ,16. కొంతాన్ పల్లి చింతల విజయ, చింతల శోభ, 17. కొత్తపేట అంతారం రాములు, లింగబోయిన రాములు, 18. లచ్చిరెడ్డిగూడెం ఆలేటి ఉమాదేవి, ఉప్పరి పూర్ణిమ,19. లింగోజిగూడ చెన్నాపురం లక్ష్మి, బాసంపల్లి అమృత, మాలోత్ లావణ్య, 20. మదుంపూర్ కానుకని వరమ్మ, సోము కృష్ణవేణి, 21. నవాబుపేట ఏనుగు అశోక్ రెడ్డి, కందికొండ అశోక్, చెరుకుపల్లి సురేందర్ రెడ్డి, మన్నె నర్సింలు, రామారం రాజీరెడ్డి, రంగ సురేష్, 22. పాంబండ నాయిని సమత, నాయిని స్వాతి, 23. పెద్దగొట్టి ముక్ల గుండ శ్రీకాంత్, బోయిని రమేష్, మోకాళ్ళ నవీన్, సంధిళ్ల బాల మల్లయ్య, 24. పిల్లుట్ల చింత స్వామి, బండి శ్రీనివాస్ గౌడ్, బుర్ర మురళి గౌడ్, 25. పోతులబోగూడ కొల్చమ్మె పుష్ప, గద్దె భవాని, 26. రత్నాపూర్ కందేగారి ఆంజనేయులు, నాయిని వేమారెడ్డి, 27. రెడ్యా తండా బానోత్ భాస్కర్, భానోత్ వినోద్, రమావత్ నవ్య, 28. రూప్లాతండా మానోత్ కిషన్, లంబడి రమేష్, 29. సీతారాంతండా కాట్రోత్ సహదేవ్, బానోత్ పాండు, మాలోత్ రవి, 30. శబాష్ పల్లి అయ్యగారి యాదగిరి, అయ్యగారి షాదుల్లా, ఆకుల జీవన్ సాయి, రంగపల్లి సత్యం, 31. పంబళ్ల సత్తిష్, రాజీపేట వెంకటేశ్వర్, వారాల గణేష్, వంజరి శ్యామ్, శాస్త్రుల శ్రీవత్సవ శర్మ, 32. సికింద్లాపూర్ ఏనుగు నాగరాణి, దొంతిరెడ్డి అరుణ, 33. తిమ్మాపూర్ గుణంగారి రాజు, గొల్ల అరుణ, రాచపల్లి రమేష్, 34. ఉసిరికపల్లి మర్రి సుజాత, సాదుల్లా మాలమ్మ, సోమ్మన్నగారి మీనా ఇదిలా ఉండగా 35. మల్లుపల్లి తండా కేతావత్ నరేష్ ఏకగ్రీవం, 36. తాళ్లపల్లి ధనవత్ లక్ష్మి ఏకగ్రీవం, 37. టిక్యా దేవమ్మ గూడెం తండా లున్సావత్ తేజస్విని ఏకగ్రీవం అయ్యారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపెడతా

**– రామంతాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి సౌందర్య రఘుపతి**

**వెల్దుర్తి డిసెంబర్ 14 జనం సాక్షి :** మాసాయిపేట మండలం రామంతాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా భవాని సౌందర్య రఘుపతి బరిలో ఉండగా అతనికి కేటాయించిన గుర్తు ఉంగరం గుర్తుకు గ్రామస్తులంతా ఓటు వేసి తమ విజయానికి బాటలు వేయాలని ఆమె కోరారు. గత పంచాయతీ ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో తన భర్త ఓటమిపాలైన ఏనాడు కూడా గ్రామ సేవను విడనాడ లేదన్నారు.



గ్రామంలో మంచి చెడుల విషయంలో ఆయన ముందంజలో ఉండి అనునిత్యం గ్రామ సేవకై తపించేవాడని రామంతాపూర్ గ్రామం ఉద్యమాలకు పురిటి గడ్డ లాంటిదని అలాంటి గ్రామం నుండి ఇలాంటి అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని రానున్న ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించి గ్రామానికి మరిన్ని సేవలు చేసే భాగ్యాన్ని కల్పించాలని ఆమె కోరారు.



# బ్యాట్ గుర్తుకు ఓటు వేయండి.. గ్రామ సర్పంచ్‌గా గెలిపించండి

## నాయిని జలల్పూర్ సర్పంచ్ అభ్యర్థి దేవిసింగ్

**మెదక్, డిసెంబర్ 14( జనం సాక్షి):**
బ్యాట్ గుర్తుకు ఓటు వేసి... గ్రామ సర్పంచ్ గా గెలిపించండి... ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని నాయిని జలాల్పూర్ గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి లంబాడీ దేవిసింగ్ ఓటర్లను అభ్యర్థించారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా లోని కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి లంబాడి దేవి సింగ్ ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. గ్రామ ప్రజలంతా బ్రహ్మరథం పట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గెలుపుకు నిదర్శనమని ప్రజలంతా భావించి కాంగ్రెస్ సర్పంచ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని వెంకట నరసింహులు, నాయిని చిన్న రాయన్న, దాసు రాములు, బోండ్ల శంకరయ్య, గొల్ల పాండరి, కొప్పుల యేసు రాజు, మన్నె నాగరాజు, లంబాడి పూల్ సింగ్, గొల్ల కుమారస్వామి, మాల కిష్టయ్య, బైండ్ల రాజు, గంగ స్వామి పోటీలో ఉన్న వార్డు మెంబర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెండవ ఫేజ్ పోలింగ్ శాతం 88.80

## మొత్తం 1,72, 656ఓట్లలో పోలైన ఓట్లు 1,53,313

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 14 (జనం సాక్షి):**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సెకండ్ ఫేజ్ ఎన్నికల పోలింగ్ 88.80% శాతం నమోదు అయింది. చేగుంట, మనోరాబాద్, మెదక్, నార్సింగి, నిజాంపేట్, రామాయంపేట, శంకరంపేట (ఆర్), తూప్రాన్ రూరల్ మండలాల్లో ఆదివారం రెండో విడత పోలింగ్ నిర్వహించారు. రెండో విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని 08 మండలాల్లో కలిపి మొత్తం 1,72,656 ఓట్లు ఉండగా, 1,53,313 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత పోలింగ్ ముగిసే సమయానికి 88.80 %శాతం పోలింగ్ నమోదు అయింది.

**మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం**

చేగుంటమండలంలో మొత్తం ఓటర్లు 32,197మంది ఉండగా,28,287 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.86 %శాతం నమోదు అయింది.మనోరాబాద్ మండలంలో మొత్తం ఓటర్లు 21,016 మంది ఉండగా, 18,988 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 90.35 %శాతం నమోదు అయింది. మెదక్ మండలంలో మొత్తం ఓటర్లు 21,056 మంది ఉండగా, 19,295 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 91.64%శాతం నమోదు అయింది. నార్సింగి మండలంలో మొత్తం ఓటర్లు 13,401మంది ఉండగా, 11,928 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**89.01 %శాతం నమోదు అయింది.**

శంకరంపేట (ఆర్) మండలంలో మొత్తం ఓటర్లు 29,888 మంది ఉండగా, 26,803 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 89.68 %శాతం నమోదు అయింది. తూప్రాన్ మండలంలో మొత్తం ఓటర్లు 14,982 మంది ఉండగా, 13,181మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.98% శాతం నమోదు అయింది. నిజాంపేట్ మండలంలో మొత్తం ఓటర్లు 20,323 మంది ఉండగా, 17,330మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85.27% శాతం నమోదు అయింది. రామాయంపేట మండలంలో మొత్తం ఓటర్లు 19,793 మంది ఉండగా, 17,501మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 88.42% శాతం నమోదు అయింది.

# ప్రశాంతంగా రెండో విడత ఎన్నికల పోలింగ్



పోలింగ్ కేంద్రాలను ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ సందర్శించారు. పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బంది, ఓటర్లు సెల్ ఫోన్స్ ఎట్టి పరిస్థితుల్లో తీసుకురాకూడదని అధికారులను ఆదేశించారు.ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్యను సరిచూసుకొని ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఓటర్లకు బ్యాలెట్ పేపర్ లు ఇచ్చిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లో వేసేంత వరకు ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు.

ఆయా గ్రామ పంచాయతీలలోని మొత్తం ఓటర్ల సంఖ్య తెలుసుకునీ పలువురు ఓటర్లతో మాట్లాడారు. గ్రామ పంచాయితీలలోని వార్డుల వారీగా ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వెలుపల అతికించిన పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి గుర్తుల వివరాలను పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

అమరవాయి గ్రామ పంచాయతీలో ఓటేసేందుకు వచ్చిన 92 ఏళ్ల వృద్ధుడు ధర్మారెడ్డిని పలకరించి ప్రశంసించారు. నిర్దేశిత సమయం ప్రకారం జరిగిన ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు టీ పోల్ యాప్ లో నమోదు చేయాలని స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపల పోలింగ్ కేంద్రాల్లోని క్యూలో నిలుచున్న వారందరికీ ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలను నియమించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేసామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అదనపు ఎస్పి శంకర్, డిఎస్పి మొగిలయ్య,ఆయా మండలాల ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులను గెలిపించాలి

## స్థానిక సర్పంచ్ ఎన్నికల మూడో విడత ప్రచారంలో

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**శ్రీరంగాపూర్ డిసెంబర్ 14 జనం సాక్షి.**

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం శ్రీరంగాపూర్ మండల కేంద్రం ,నగరాల,షేర్ పల్లి గ్రామాలలో ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో పాల్గొనడం జరిగింది. నాగరాల గ్రామంలో మహాదేవ్ అభ్యర్థి శ్రీరంగాపురం లో రామచంద్రయ్య షేర్ పల్లి గ్రామంలో చి ర్ల నాగరాజు కాంగ్రెస్ పార్టీ తరపున బలపరచిన అభ్యర్థులను గెలిపించా లని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బల పరిచిన సర్పంచ్ అభ్యర్థులను వార్డ్ మెంబర్లను భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరడం జరిగింది. గ్రామాలలో ఉన్నటువంటి అన్ని సమస్యలను పరిష్కరించడంలో సర్పంచ్లకు తాను అండగా ఉంటానని పేర్కొనడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను, అభివృద్ధి కార్యక్రమా లను గురించి వివరిస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దశలో ముందుకు తీసుకుపోవడానికి పూర్తి సహకారం అందించడం జరుగుతుందని తెలపడం జరిగింది. ఈ



కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు విజయ వర్ధన్ రెడ్డి, వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, శ్రీరంగాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, దయాకర్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, ఎమ్ ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

## - ఢిల్లీలో ఓటు చోరీపై బహిరంగ ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్

**జనం సాక్షి నెట్‌వర్క్ :** ఓటు చోరీ విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఓటు ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఢిల్లీలో ఓటు చోరీపై బహిరంగ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రజాస్వామిక వాదులు ఈ ర్యాలీకి తరలివస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. ఓట్లను తొలగించకుండా ఎన్నికల సంఘం న్యాయబద్ధంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎన్నికల కమిషన్ బీజేపీకి అనుబంధ సంఘంలా మారిపోయిందని ఆరోపించారు. ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ గారు ఉద్యమాన్ని చేపట్టారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్, మంత్రులు సహా అందరం ఈ ఉద్యమంలో భాగంగా ఢిల్లీకి వచ్చామని చెప్పారు. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను సంబంధిత వర్గాలకు అందజేస్తామని, రాహుల్




గాంధీ చేస్తున్న ఈ పోరాటంలో ప్రజలంతా కలిసి రావాలని మంత్రి పిలుపునిచ్చారు. అధికారం కోసం మాత్రమే రాముని పేరు, ఎన్నికల కమిషన్‌ను ఉపయోగించుకుంటున్నారని ఆయన విమర్శించారు.

### అసాంఘిక కార్యక్రమాలకు

# అడ్డాగా మోర్త్ భవనం

- మోర్త్ భవనంలో సామగ్రి అపహరణ
- పెరిగిన చెట్లతో భయంకరంగా మారిన ప్రాంతం
- సబ్ రిజిస్టార్ కార్యాలయం, ట్రామా కేర్ ఏర్పాటుకు అనువైన స్థలం
- భవనాన్ని ఉపయోగంలోకి తేవాలని ప్రజల వినతి











26 7

**జడ్చర్ల, డిసెంబర్ 14 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో 44వ జాతీయ రహదారిపై ప్రభుత్వ అతిథిగృహం సమీపంలో ఉన్న రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ భవనం నిరుప యోగంగా మారింది. దీంతో భవనం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. ముఖ్యంగా భవన సామగ్రి అపహరణకు గురవుతున్న ఎవరు పట్టించుకోక పోవటం శోచనీయం. 1990వ సంవత్సరంలో 7వ నెంబర్ ఇప్పుడు 44వ నెంబరు జాతీయ రహదారిపై లారీల రాకపోకలు అధికంగా సాగుతున్న నేపథ్యంలో లారీ డ్రైవర్లు విశ్రాంతి తీసు కునేందుకు ఆర్.అండ్.బీ ఆధ్వర్యంలో ప్రభుత్వ అతిథి గృహం సమీపంలో విశాలమైన భవనాలు నిర్మించారు. లారీలు నిలిపేందుకు వీలుగా పార్కింగ్ స్థలం ఏర్పాటు చేస్తూ లారీ డ్రైవర్లు సేద తీరేందుకు అనువుగా 4 భవనాలు నిర్మించారు. నిర్మాణం పూర్తి చేసినప్పటికి వాటిని వినియోగంలోకి తీసుకురాలేదు. 1994లో ఎమ్మెల్యేగా గెలిచిన ఎర్రసత్యం మినీబస్ డిపో ఏర్పాటు చేయాలని భావించి ప్రతిపాదనలు సిద్ధం చేయించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మినీ బస్ డిపో మంజూరు చేసింది. 1995 ఆగస్టులో ఎర్రసత్యం హత్యకు గురికావటంతో ఆ ప్రతిపాదనలు, మంజూరు నిలిచిపోయాయి.




కొంతకాలానికి ఆ భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. జాతీయ రహదారుల శాఖ కొన్నాళ్ల పాటు వినియోగించింది. ఇదే క్రమంలో 2000లో ఆ భవనాలలో కోర్టు ఏర్పాటు చేయాలని అప్పటి ఎమ్మెల్యే ఎర్రశేఖర్ భావించినప్పటికి పట్టణానికి దూరంగా ఉండటంతో సాధ్యప డలేదు. ఆ తరువాత టెలికాం శాఖ కొన్నాళ్ల పాటు భవనాన్ని వినియోగించింది. జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టిన ఎల్అండ్ కంపెనీ సామగ్రి నిల్వ చేసుకునేందుకు, వర్కర్లు ఉండేందుకు ఉపయోగించింది. కొన్నాళ్ల క్రితం కావేరమ్మపేట వద్ద ఆర్.యూ.బీ నిర్మాణం చేసిన కాంట్రాక్టరు సైతం ఆ భవనాన్ని వినియోగించారు. అప్పటి నుంచి నిరుపయోగంగానే మారింది.

**జాతీయ రహదారుల శాఖ ఆధీనంలో**

ప్రస్తుతం రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ, నేషనల్ హైవే ఆఫ్ ఇండియా అథారిటీ వాళ్ల ఆధీనంలో (మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్ పోర్ట్) భవనం ఉంది. ఆ శాఖ ఎలాంటి నిర్వహణ చేపట్టక పోవటంతో నిరుపయోగంగా మారింది. తెలంగాణ టూరిజం హెూటల్ ఏర్పాటు చేస్తారని విస్తృతంగా ప్రచారం జరిగినప్పటికీ ప్రతిపాదనలు పెండింగ్ లో ఉన్నాయి.

**మోర్త్ భవన సామగ్రి అపహరణ**

మోర్త్ భవనం నిరుపయోగంగా మారటంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. రాత్రిళ్లు విటులకు నిలయంగా మారింది. మద్యం ప్రియులు, పేకాటరాయుళ్లు ఆవాసంగా మార్చారు. మరికొందరు భవనాల్లోని విలువైన సామగ్రిని ఎత్తుకెళ్తున్నారు. తలుపులు, కిటికీలు, ఊచలు ఎత్తుకెళ్తున్నారు. భవనాల్లోని కప్ బోర్డు సామగ్రి సైతం చోరీకి గురవుతోంది. విద్యుత్ తీగలు, బోర్డులు ఎప్పుడో ఎత్తుకెళ్లారు. భవనాల చుట్టూ ముళ్లపొదలు, కంప చెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి విషసర్పాలు, క్రిమికీటకాలకు నిలయంగా మారుతుంది. ఇప్పటికైనా భవనాలను వినియోగంలోకి తీసుకొచ్చి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన అవసరం ఉంది. స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి దృష్టి సారించి ఆ భవనాల్లో అత్యవసర చికిత్స కేంద్రం (ట్రామా కేర్), సబ్ రిజిస్టార్ కార్యాలయం, ప్రభుత్వ ఐటీఐ, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా సుహాసిని రెడ్డి ఎన్నికల ప్రచారం

**శివ్వంపేట డిసెంబర్ 14 జనంసాక్షి:** మండలంలోని అల్లీపూర్, రత్నాపూర్, మాగ్దంపూర్ గ్రామాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసినీ రెడ్డి ఆదివారం పర్యటించి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఉంటే అభివృద్ధి పనులు మరింత సులభంగా, వేగంగా జరిగేలా నేను ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఆమె ఇచ్చారు. ఈ ప్రజా ప్రభుత్వ పాలనలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలతో పేదల ఇళ్లలో వెలుగులు నింపిందని సుహాసిని రెడ్డి గుర్తు చేశారు. ఎన్నికలు అనగానే ఓటర్లు ఆగమాగం కావద్దని, ఎవరేమి చేశారో ఎవరు ఏమి చేస్తున్నారో మీకు అంతా తెలుసునని గత ప్రభుత్వ పాలన ఏ విధం గా ఉన్నదో ప్రజలకు తెలిసిందే నని ఆమె అన్నారు. బీఆర్ఎస్ హయాంలో పేదల భూములు కబ్జా చేయడం, బలవంతంగా గుంజుకోవడం, దౌర్జన్యాల దిగడం వారి ఎజెండాగా ఉండేదని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మండల పార్టీ సీనియర్ బండారి గంగాధర్, ప్రజలు ఉన్నారు.

## శివ్వంపేట సర్పంచ్‌గా నాకు అవకాశం ఇవ్వండి శాస్త్రుల శ్రీవత్సవ శర్మ



**శివ్వంపేట డిసెంబర్ 14 జనంసాక్షి:** మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా విద్యావంతులు, శాస్తుల శ్రీ వాత్సవ శర్మ పోటీ చేస్తున్నారు. ఈయన గ్రామ పురోహితులు కావడం ఒక ఎత్తు అయితే, విద్యావంతుడు కావడం మరో ఎత్తు శాస్త్రుల శ్రీవత్సవ శర్మ గ్రామంలోని ఉదయం, రాత్రి సమయంలో గ్రామంలో గల్లి గల్లికి తిరుగుతూ, ఒక సారి అవకాశం ఇవ్వండన్నీ, ప్రజలు తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తానంటూ, ప్రజా సేవకై రాజకీయాల్లోకి వచ్చాననీ పదవీ వ్యామోహం కోసం కాదని ఆయన తన ప్రచారంలో వివరిస్తున్నారు. ఓటర్లు తమ ఓటును అమ్ముకోవద్దని, ఎవరికి కొమ్ముకాయ వద్దని, భయ భ్రాంతులకు గురి కావద్దని మీ అమూల్యమైన ఓటు లేడీస్ పర్స్ గుర్తుకే వేసి భారీ మెజారి టీతో తనను గెలిపించాలని శ్రీవత్సవ కోరడం జరిగింది. తాను సర్పంచ్ గా గెలవగానే ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, కోదండ రామాలయ దేవాలయాన్ని నూతన హంగులతో అభివృద్ధి చేస్తానని, త్రాగునీటి సమస్యను తీరుస్తానని, గ్రామంలోని సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని, పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను ఆయన కోరుతున్నారు.

# శివ్వంపేటలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నువ్వా నేనా ?



**శివ్వంపేట డిసెంబర్ 14 జనంసాక్షి:** మండల కేంద్రం శివ్వంపేటలో సర్పంచ్ పదవికి పోటీ అధికార కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల మధ్య పోటీ నువ్వా నేనా అన్న చందాన మారింది. శివ్వంపేట కాంగ్రెస్ పార్టీ బలపరిచి న అభ్యర్థిగా వారాల గణేష్ పోటీ లో ఉండగా, బిఆర్ఎస్ తరపున రాజీపేట వెంకటేశ్వర్ పోటీ చేస్తున్నారు. ఈ గ్రామం నుంచి మొత్తం ఐదుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్యనే నిజమైన పోటీ ఉందని ఓటర్లు పేర్కొంటున్నారు.



ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం, సంక్షేమ పథకాలను ప్రజలందరికీ సమర్థవంతంగా అందించడం తమకు అనుకూలంగా మారుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వారాల గణేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలే తన విజయానికి ప్రధాన కారణమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ అయితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ఇంటింటికీ చేరుతాయన్న విశ్వాసంతో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థుల వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. శివ్వంపేట మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని గణేష్ ధీమా వ్యక్తం చేశారు.

